క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌లోకి 100 మంది యువకులు



బీఆర్‌ఎస్‌లో చేరిన యువకులు

నర్సాపూర్ రూరల్: నర్సాపూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం 100 మంది యువకులు ఆ పార్టీలో చేరారు. పట్టణానికి చెందిన భుజంగం సాయి కుమార్ పటేల్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారంతా బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు నియోజకవర్గంలో సునీతారెడ్డి చేస్తున్న ప్రజాసేవకు ఆకర్షితులమై పార్టీలో చేరామని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సింగయ్యపల్లి గోపి, యువ నాయకులు బాజ సతీశ్, తేజ, గణేశ్, నర్సింలు, యాదుల్, శ్రీనివాస్, కృష్ణ, రాము, సంతోష్, బబ్బి, నిఖిల్ పాల్గొన్నారు.

నల్లపోచమ్మ ఆలయానికి భక్తుల తాకిడి



కౌడిపల్లి: నల్లపోచమ్మకు పూజలు చేస్తున్న భక్తులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికి శ్రీనల్లపోచమ్మదేవి ఆలయంలో ఆదివారం భక్తుల తాకిడి పెరిగింది. వివిధ జిల్లాల నుంచి భక్తులు వచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలుచేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ఈఓ మోహన్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పూజారులు శివప్ప, రాజేశ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు నల్లపోచమ్మకు బోనాలు తీసి, ఒడిబియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అధికారి వెంకట్‌రెడ్డి, సర్పంచ్ సాయిలు, ఉప సర్పంచ్ మాణిక్యరెడ్డి, ఆలయ ధర్మకర్తలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

చాముండేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని చిట్కుల్ శివారులో మంజీరా తీరంలో వెలసిన చాముండేశ్వరి అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆదివారం ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు తీర్చుకున్నారు.

కేటీఆర్ రోడ్‌షోకు బీఆర్‌ఎస్ శ్రేణులు



కౌడిపల్లి: వెల్మకన్న నుంచి రోడ్‌షోకు వెళుతున్న నాయకులు

కౌడిపల్లి(నర్సాపూర్): ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి గెలుపు కోసం నర్సాపూర్‌లో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం నిర్వహించిన రోడ్‌షోకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరళి వెళ్లారు. వారిలో మండల అధ్యక్షుడు సార రామాగౌడ్, ఎంపీపీ ఉపాధ్యక్షుడు నవీన్‌గుప్త, కురుమ శేఖులు, మహిపాల్‌రెడ్డి, నాయికోటి లింగం, రాజు, శ్రీనివాస్, దూద్యనాయక్, చిన్నంరెడ్డి, సంతోష్‌గౌడ్, నవీన్, కిషోన్‌గౌడ్, కుత్‌బొద్దీన్ తదితరులు ఉన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): శివ్వంపేట మండలం నుంచి బీఆర్‌ఎస్ శ్రేణులు బైక్‌లతో ర్యాలీ నిర్వహించి భారీగా తరలివెళ్లారు. వారిలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రమణగౌడ్, ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ పబ్బ మహేశ్ గుప్తా, జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు లావణ్యామాధవరెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి, వైస్ ఎంపీపీ రమాకాంత్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

కొల్చారం నుంచి..

కొల్చారం(నర్సాపూర్): నర్సాపూర్‌లో ఆదివారం నిర్వహించిన మంత్రి కేటీఆర్ రోడ్‌షోకు మండలం నుంచి బీఆర్‌ఎస్ శ్రేణులు బైక్ ర్యాలీగా తరలి వెళ్లాయి. పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన 50 మంది యువకులు నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, ఆ పార్టీ అభ్యర్థి సునీతారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు.

ఆదాయం ఉన్నా.. వసతులు సున్నా

- అద్దె గదుల్లో లోపించిన పారిశుద్ధ్యం
- అస్తవ్యస్తంగా వాష్‌రూంలు
- దుస్తులు మార్చుకునేందుకు మహిళల అవస్థలు

శివ్వంపేట(నర్సాపూర్): ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధి చెందిన చాకరిమెట్ల శ్రీసహకార ఆంజనేయస్వామి ఆలయానికి తగిన ఆదాయం వస్తున్నప్పటికీ భక్తులకు సరైన వసతులు కల్పించడంలో దేవదాయ శాఖ అధికారులు పూర్తిగా విఫలం అయ్యారు. కార్తీకమాసం కావడంతో నిత్యం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. ఇక్కడ వందలాది మంది దంపతులు సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు ఆచరిస్తుంటారు. కాని అలాంటి పవిత్ర స్థలంలో భక్తులకు వసతుల కరువయ్యాయని పలువురు భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నిర్వాహకుల నిర్లక్ష్యం

సౌకర్యాల కల్పన, నిర్వహణలో అధికారులు, నిర్వాహకులు నిర్లక్ష్యం చేస్తున్నారు. వ్రతాల సందర్భంగా దుస్తులు మార్చుకునేందుకు గదులు లేకపోవడంతో మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వారు చెట్ల చాటుకు వెళ్లాల్సి వస్తోంది. లేదా తోటి మహిళలు అడ్డంగా చీరలు పట్టుకోవాల్సిన దుస్థితి



అపరిశుభ్రంగా ఉన్న వాష్ బేసిన్

నెలకొంది. కార్తీక మాసంతో పాటు ప్రతి శని, ఆది, మంగళ వారాల్లో అధిక సంఖ్యలో భక్తులు వస్తున్నప్పటికీ అందుకు తగ్గట్టు ఏర్పాట్లు చేయడం లేదని భక్తులు వాపోతున్నారు. దాతల సహాయంతో నిర్మించిన గదులు దేవదాయశాఖ భక్తులకు అద్దెకు ఇస్తోంది. ఈ గదుల నిర్వహణలో పారిశుధ్యం లోపించింది. వాష్‌రూంలు అస్తవ్యస్తంగా మారాయి.

దాతల సహాయంతో నిర్మాణాలు

ఆంజనేయస్వామి, సత్యనారాయణస్వామి, సీతారామచంద్రస్వామి ఆలయాలతో పాటు నిత్య అన్నదాన సత్రం, భక్తులకు వసతి గదులు దాతలు నిర్మించారు. దేవదాయశాఖ పరిధిలో ఆలయం ఉన్నప్పటికీ ఆలయ అభివృద్ధి మొత్తం దాతల సహాయంతోనే నడుస్తోంది. కాని భక్తులకు కనీస వసతులు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలం అయ్యారు. పూర్తిస్థాయి సిబ్బంది ఉన్నప్పటికీ తమ ఇబ్బందులు పట్టించుకోవడం లేదని భక్తులు ఆరోపిస్తున్నారు.



దుస్తులు మార్చుకునేందుకు కవర్‌ని అడ్డుపెట్టుకున్న మహిళలు

సమస్యలు పరిష్కరిస్తాం

ఆలయం వద్ద భక్తుల ఇబ్బందులు తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిని తొలగించి కొత్త వారిని నియమించి సమస్యలు పరిష్కరిస్తాం.

– సారా శ్రీనివాస్, ఈఓ

మెదక్‌కు మైనంపల్లి చేసిందేమీ లేదు

- బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే ప్రజలకు మేలు
- ఆ పార్టీ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి

చిన్నశంకరంపేట(మెదక్): రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మైనంపల్లి మెదక్‌కు చేసిందేమీ లేదని మెదక్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి ఆరోపించారు. మండల కేంద్రంతో పాటు గజగట్లపల్లి, ఎస్.కొండాపూర్, ఎస్.కొండాపూర్ తండాలలో ఆదివారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొడుకు సీటుకోసం పార్టీ మారిన మైనంపల్లి అన్నం పెట్టిన అమ్మలాంటి బీఆర్‌ఎస్‌ను తిడుతున్నారని వాపోయారు. తమ ప్రభుత్వం వచ్చిన తరువాతనే రైతులకు రైతుబంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. బీఆర్‌ఎస్‌ను ఆదరించి కారుగుర్తుకు ఓటువేసి గెలిపించాల ని అభ్యర్థించారు. నాయకులు ఏకే గంగాధరరావు, మ్యాడం బాలక్రిష్ణ, పోతరాజ్ రమణ, చిన్నశంకరంపేట జెడ్పీటీసీ పట్లోరి మాధవిరాజు, పీఏసీఎస్ చైర్మన్ అంజిరెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

9 ఏళ్లుగా ఏమి అభివృద్ధి చేశారు?

నిజాంపేట(మెదక్): 9 ఏళ్లు మెదక్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన మైనంపల్లి హన్మంతరావు ఏమి అభివృద్ధి చేశారో వివరించాలని మెదక్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవెందర్ రెడ్డి ప్రశ్నించారు. ఆదివారం నిజాంపేటతో పాటు కల్వకుంట, నార్లాపూర్ గ్రామాలలో ప్రచారం చేశారు. ఆమెతో పాటు ఇంచార్జ్ కంతారెడ్డి తిరుపతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ అనుభంలేని మైనంపల్లి కుమారుడికి అవకాశం ఇస్తే అభివృద్ధి కుంటు పడుతుందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి మళ్లీ ఆశీర్వదించాలన్నారు. ఎంపీపీ సిద్దరాములు, వైస్ ఎంపీపీ అందే ఇందిరా, సొసైటీ చైర్మన్లు బాపురెడ్డి, అందే కొండల్ రెడ్డి, మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, సర్పంచ్‌లు అనూష, కవిత, చంద్రవర్ధిని తదితరులు పాల్గొన్నారు.



నిజాంపేట(మెదక్): నిజాంపేటలో ప్రచారం చేస్తున్న పద్మాదేవేందర్‌రెడ్డి

మోడల్ పోలింగ్ కేంద్రాలు సిద్ధం



పోలింగ్ కేంద్రాన్ని శుభ్రం చేస్తున్న కార్మికులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలో రెండు మోడల్ పోలింగ్ కేంద్రాలను ఎంపిక చేసినట్టు ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మండలంలో 29 పంచాయతీలలో 39 పోలింగ్ బూత్‌లు ఉన్నాయని, 26,856 మంది ఓటర్లు ఉన్నారని చెప్పారు. 30న జరిగే ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించామని తెలిపారు. కౌడిపల్లి మోడల్ పోలింగ్ కేంద్రంగా, వెల్మకన్నను మహిళా మోడల్ పోలింగ్ కేంద్రంగా ఎంపిక చేశామని, అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. పోలింగ్ కేంద్రాన్ని ఎస్ఎంసీ చైర్మన్ జగన్ ఆధ్వర్యంలో జీపీ కార్మికులు శుభ్రం చేసి సిద్ధం చేశారు.

'బీఆర్‌ఎస్‌కు బ్రహ్మరథం'

మనోహరాబాద్(తూప్రాన్): బీఆర్‌ఎస్‌కు ఓటర్లు బ్రహ్మరథం పడుతున్నారని జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత అన్నారు. మండలంలో ఆమె ఆదివారం ఇంటింటికి తిరిగి నమూనా బ్యాలట్‌తో ఓటు ఎలా వేయాలో వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఆమె వెంట నాయకులు నాగిరెడ్డి, భిక్షపతి, జావీద్‌పాషా, లాయిక్, రవికుమార్‌గౌడ్, నరేందర్‌గౌడ్, గ్రామ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, షఫీయొద్దీన్, ఉప సర్పంచ్ మహేందర్‌గౌడ్ తదితరులున్నారు.



మటన్ కొడుతూ ప్రచారంచేస్తున్న హేమలత

రూ.25 వేలు ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న నాయకులు

మనోహరాబాద్(తూప్రాన్): రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుడి కుటుంబ సభ్యులకు కాళ్ళకల్ గ్రామ, వార్డు సభ్యులు ఆర్థిక సాయం అందజేశారు. గ్రామానికి చెందిన కోత్తూరి సుదర్శన్ చిన్న కుమారుడు కార్తీక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో ఉప సర్పంచ్ తుమ్మల రాజుయాదవ్, వార్డు సభ్యులు ముస్తాఫా, నరేశ్, నాయకులు చంద్రయ్య, దుర్గేశ్ ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.25 వేల నగదును అందజేశారు.

అన్నదాతలకు కేసీఆర్ మోసం

- రైతు పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీహరిరావు

చేగుంట(తూప్రాన్): సీఎం కేసీఆర్ రైతులను మోసం చేశారని రైతు పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాకాల శ్రీహరిరావు ధ్వజమెత్తారు. చేగుంటలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులకు ప్రతి ఏటా పంట నష్టం అందిస్తామని హామీ ఇచ్చి దానిని అమలు చేయలేదని వాపోయారు. గత సంవత్సరం పంట నష్టపోయిన రైతులందరికీ పదివేల ఆర్థిక సాయం అందిస్తామని మోసం చేశారన్నారు. రైతులను మోసం చేస్తున్న బీఆర్‌ఎస్‌ను ఎన్నికల్లో ఓడించి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. సమావేశంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వడ్లనవీన్, సుదర్శన్‌రెడ్డి, సంద్రుగు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీహరిరావు

ప్రజలు మద్దతు సీఎం కేసీఆర్‌కే..



ప్రతాప్‌రెడ్డికి హామీ ఇస్తున్న ప్రజలు

- రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్‌మెంట్ చైర్మన్

మనోహరాబాద్(తూప్రాన్): ఏ ఊరికి వెళ్లినా తమ ఓటు అభివృద్ధి చేసిన కేసీఆర్‌కే అని చెబుతున్నారని రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్‌మెంట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. ఆదివారం మనోహరాబాద్, జీడిపల్లి పరిధిలోని గొల్లగడ్డ, గోకులనగర్ వాసులు తమ ఓట్లు కేసీఆర్‌కే వేస్తామని హామీ ఇచ్చారన్నారు. 60 మంది స్థానికులు బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్‌రెడ్డి, జీడిపల్లి సర్పంచ్ రేఖ మల్లేశ్, నాయకులు సాయికుమార్, శేఖర్, మహేశ్, కుంట రాజు తదితరులున్నారు.

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి



అవగాహన కల్పిస్తున్న సంజయ్‌కుమార్

- ఎన్నికల వ్యయ పరిశీలకుడు

రామాయంపేట(మెదక్): ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని వ్యయ పరిశీలకుడు సంజయ్‌కుమార్ సూచించారు. ఆదివారం రామాయంపేటలోని చెక్‌పోస్టును పరిశీలించారు. సీసీ కెమెరాలకు సాంకేతిక లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం తొనిగండ్ల, ప్రగతి ధర్మారం, కోమటిపల్లి గ్రామాల్లోని ప్రజలకు ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పించారు. జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ కృష్ణమూర్తి, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

రాజ్యాంగంపై అవగాహన అవసరం

న్యాయమూర్తి అనిత



న్యాయవాదులతో ప్రతిజ్ఞ చేస్తున్న జడ్జి అనిత

నర్సాపూర్‌రూరల్: రాజ్యాంగంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని నర్సాపూర్ న్యాయమూర్తి కె.అనిత సూచించారు. ఆదివారం నర్సాపూర్ మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం, జాతీయ న్యాయ దినోత్సవ కార్యక్రయం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆమె భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. న్యాయవాదులు, కోర్ట్ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించి ప్రజలందరికీ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఎండీ జాఫర్‌అలీ, ఎండీ ఖాజా మొహినొద్దీన్, శ్రీనివాస్‌రెడ్డి, స్వరూపరాణి, ఆనంద్ కుమార్, ప్రభాకర్, మధు శ్రీ శర్మ, ఎండీ ఆరిఫ్, లీగల్ సర్వీస్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల ఆశీర్వాదంతో గెలుపు ఖాయం

మనోహరాబాద్(తూప్రాన్): గజ్వేల్ ప్రజల ఆశీర్వాదంతో తన గెలుపు ఖాయమని బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం మనోహరాబాద్ మండలం నుంచి పలు గ్రామాల నాయకులు బీజేపీలో చేరారు. జిల్లా యువమోర్చ ప్రధాన కార్యదర్శి అజయ్‌కుమార్, మాజీ సర్పంచ్ అయిలయ్య యాదవ్ పార్టీలో చేరారు.



కండువాలు కప్పుతున్న రాజేందర్

కనులపండువగా జ్వాలాతోరణ మహోత్సవం

శివ్వంపేట(నర్సాపూర్): శివ్వంపేటలో కొలువైన బగలాముఖి శక్తిపీఠం వద్ద ఆదివారం రాత్రి కనుల పండువగా జ్వాలాతోరణ మహోత్సవం నిర్వహించారు. అమ్మవారి ఉపాసకులు, వేద పండితుడు శాస్తుల వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించారు. కార్తీక శుక్ల చతుర్దశిని పురస్కరించుకుని ఆలయం మహిళలు దీపాలు వెలిగించారు. జ్వాలాతోరణ మహోత్సవంలో గ్రామస్తులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పూజారులు పురుషోత్తమశర్మ, సంతోష్, వికాస్, ఆలయ భూదాత పబ్బ స్వరూప రమేశ్‌గుప్తా తదితరులు ఉన్నారు.



బగలాముఖి ఆలయం వద్ద జ్వాలాతోరణం

ప్రమాదవశాత్తు పూరిగుడిసె దగ్ధం



కాలినపోయిన పూరి గుడిసె

నిజాంపేట (మెదక్): నిజాంపేట మండల కేంద్రంలో ఆదివారం ఉదయం ప్రమాదవశాత్తు పూర్తి గుడిసె దగ్ధం అయింది. గ్రామస్తుల కథనం ప్రకారం చౌదర్‌పల్లి రాజు హైదరాబాద్‌లో డ్రైవర్‌గా పనిచేస్తుంటాడు. అతని లేని సమయంలో ఆయన గుడిసె కాలిపోవడంతో బియ్యం, బట్టలు, వంట సామగ్రి పూర్తిగా కాలిబూడిదయ్యాయి. రూ.50 వేల వరకు నష్టం వాటిల్లిందని, అతడి కుటుంబాన్ని ఆదుకోవాలని బాధితుడు వేడుకున్నాడు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



ధాన్యం తేమను పరిశీలిస్తున్న రవీందర్

పెద్దశంకరంపేట(మెదక్): రైతులు పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ సీఈఓ రవీందర్ అన్నారు. ఆదివారం పెద్దశంకరంపేట, రామోజీపల్లి, వీరోజిపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల నుంచి ధాన్యం సేకరించారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

మనోహరాబాద్(తూప్రాన్): రోడ్డు ప్రమాదంలో యువకుడు గాయపడిన ఘటన మనోహరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. రంగాయపల్లి గ్రామానికి చెందిన అహ్మద్ తన పనులు ముగించుకుని బైక్‌పై గ్రామానికి తిరిగి వస్తున్న క్రమంలో రోడ్డుపై పోసిన వడ్ల కుప్పను ఢీకొనడంతో కిందపడ్డాడు. గాయపడిన అతడిని ఆసుపత్రికి తరలించినట్టు స్థానికులు తెలిపారు.

బైక్ ఢీ కొని కార్మికుడి మృతి

మనోహరాబాద్(తూప్రాన్): బైక్ ఢీ కొని కార్మికుడు మృతి చెందిన ఘటన మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం మహారాష్ట్రలోని నాందేడ్ ప్రాంతానికి చెందిన లక్ష్మణ్‌లాల్ బా షిండే(45) సిద్దిపేట్ జిల్లా ములుగు మండలం బండ తిమ్మాపూర్ పరిధిలో నిర్మాణమవుతున్న కోకాకోలా పరిశ్రమలో కొన్ని రోజులుగా పనిచేస్తున్నాడు. అయితే ఆదివారం పనులు ముగించుకుని ముప్పిరెడ్డిపల్లి నుంచి తన ఇంటికి వెళుతండగా అతడిని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో అక్కడిక్కడే మృతి చెందాడు. వివరాలు తెలియాల్సి ఉంది.

మానసిక సమస్యతో యువకుడి బలవన్మరణం

చేగుంట(తూప్రాన్): మానసిక పరిస్థితి బాగాలేక పోవడంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని అనంతసాగర్‌లో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఉదయ్ కిరణ్(22) డిగ్రీ పూర్తి చేశాడు. మాసిక సమస్యతో బాధపడుతుండేవాడు. ఆదివారం తల్లి ఇంట్లో లేని సమయంలో ఉరి వేసుకొని మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ హరీశ్ తెలిపారు.

సంక్షిప్త వార్తలు

◆ ఘనంగా దీపారాధన

టేక్మాల్(మెదక్): స్థానిక రాజరాజేశ్వరాలయంలో కార్తిక మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం రాత్రి భక్తులు ఘనంగా దీపారాధన నిర్వహించారు. ఆలయం చుట్టూ వివిధ ఆకారాల్లో దీపాలను వెలిగించి. ప్రత్యేక పూజలు నిర్వహించారు.

◆ ప్రధాని సభకు బీజేపీ నాయకులు

చేగుంట(తూప్రాన్): ఎన్నికల ప్రచారంలో భాగంగా తూప్రాన్‌లో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రధాని నరేంద్రమోదీ సభకు ఆ పార్టీకి చెందిన పలువురు మండల నాయకులు తరళి వెళ్లారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షుడు భూపాల్ మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావును అధిక మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. వెళ్లిన వారిలో సంతోష్ రెడ్డి, గోవింద్, నర్సింలు, సీనియర్ నాయకుడు వెంగళరావు. మాజీ సర్పంచులు బాలచంద్రం, రఘువీర్, నాగభూషణం, ప్రతాప్‌రెడ్డి ఉన్నారు.

మనోహరాబాద్ నుంచి

మనోహరాబాద్(తూప్రాన్): ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈటల రాజేందర్ గెలుపు కోసం ఆదివారం ప్రధాని మోదీ తూప్రాన్‌లో పాల్గొన్న బహిరంగ సభకు రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షుడు నత్తి మల్లేశ్, నాయకులు చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు కమ్మరి నరేందర్‌చారి, సర్పంచ్‌లు జక్కిడి నరేందర్‌రెడ్డి, చింతల మమతరవి, యువ మోర్చ నాయకులు కిరణ్‌కుమార్ యాదవ్, అజయ్ కుమార్ తదితరుల తరలివెళ్లారు.

◆ ఉత్సాహంగా రాజ్యాంగ దినోత్సవం

టేక్మాల్(మెదక్): రాజ్యాంగ దినోత్సవాన్ని ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

◆ ఒకేచోట రెండు పార్టీల నాయకులు

శివ్వంపేట(నర్సాపూర్): జాతీయ పార్టీలకు చెందిన మండల, గ్రామ స్థాయి నాయకులు కలిసి ఫోటోలు దిగారు. మండల పరిధి దంతన్‌పల్లి గ్రామంలో ఆదివారం బీజేపీ, కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచార పర్వంలో భాగంగా రెండు పార్టీల నాయకులు గ్రామంలో ఒకచోట కలిసి ఫోటోలు దిగారు. సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో చర్చనీయాశంగా మారింది.

◆ రూ.3 వేలు భృతికి విశేష స్పందన

నర్సాపూర్: బీఆర్‌ఎస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన పేద మహిళలకు నెలకు రూ.3 వేలు జీవన భృతికి మంచి స్పందన వస్తుందని బీఆర్‌ఎస్ నాయకుడు బాల్‌రెడ్డి చెప్పారు. పట్టణంలోని పలు కాలనీలలో ఆదివారం ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు.

◆ నమూనా బ్యాలెట్‌తో కాంగ్రెస్ ప్రచారం

మనోహరాబాద్(తూప్రాన్): గజ్వేల్ అభ్యర్థి తూంకుంట నర్సారెడ్డిని గెలిపించాలని కాంగ్రెస్ మండల నాయకులు ఆదివారం నమూనా బ్యాలెట్ మిషన్‌తో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలు కాంగ్రెస్‌కు మద్దతు తెలుపుతున్నారని మండల అధ్యక్షుడు మల్లారెడ్డి అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వడ్ల రమేశ్‌చారి, ప్రభాకర్‌రెడ్డి, సంతోష్, నర్సింగరావుగౌడ్, అశోక్, యాదగిరి, భానుయాదవ్, ఏపీగౌడ్ , నర్సింహ, ఐలేశ్‌యాదవ్, రంగాచారి, సర్వీన్‌గౌడ్ తదితరులున్నారు.

◆ ఫాంహౌస్ పాలనకు స్వస్తి

మెదక్ కలెక్టరేట్: ఫాంహౌస్ పాలనకు ప్రజలు త్వరలోనే స్వస్తి పలుకనున్నారని ఏఐసీసీ కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రతో రాజకీయ శక్తులు ఏకం అయ్యాయని చెప్పారు.

◆ తండాల్లో సునీతారెడ్డి ముమ్మర ప్రచారం

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని పలు గిరిజన తండాల్లో నర్సాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి ఆదివారం సాయత్రం ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తండాలను ప్రత్యేక పంచాయతీలుగా అభివృద్ధి చేశారన్నారు. కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సార రామాగౌడ్, డీసీసీబీ డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు పథకాలు వివరిస్తున్న సునీతారెడ్డి